నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎస్‌బీఐలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ పోస్టులు

ముంబయిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కార్పొరేట్ సెంటర్.. కాంట్రాక్ట్/ రెగ్యులర్ ప్రాతిపదికన 10 స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఎంబీఏ (మార్కెటింగ్), పీజీడీఎంతో పాటు పని అనుభవం.
ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, ఇంటరాక్షన్, నెగోషియేన్ ఆధారంగా.
పని ప్రదేశం: ముంబయి/ నవీ ముంబయి.
దరఖాస్తు ఫీజు: జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.750; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు మినహాయింపు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: 09.02.2023.
వెబ్‌సైట్: https://sbi.co.in/web/careers

ఆర్మీలో ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ

ఇండియన్ ఆర్మీ..షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్సీ) ఆఫీసర్లుగా చేరేందుకు ఎన్‌సీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. అవివాహిత పురుషులు, మహిళలు వీటికి అర్హులు.

1) **ఎన్‌సీసీ మెన్:** 50 (జనరల్ కేటగిరీ-45, యుద్ధ ప్రమాదాల్లో గాయపడ్డ ఆర్మీ సిబ్బందికి-05)
2) **ఎన్‌సీసీ విమెన్:** 05 (జనరల్ కేటగిరీ-04, యుద్ధ ప్రమాదాల్లో గాయపడ్డ ఆర్మీ సిబ్బందికి-01)

అర్హత: కనీసం 50% మార్కులతో ఏదైనా డిగ్రీ. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనితో పాటు ఎన్‌సీసీ 'సీ' సర్టిఫికెట్ ఉండాలి. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు తప్పనిసరి.
● యుద్ధప్రమాదాల్లో గాయపడ్డ ఆర్మీ సిబ్బందికి కనీసం 50% మార్కులతో డిగ్రీ. వీరికి ఎన్‌సీసీ సీ సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 01.07.2023 నాటికి 19-25 ఏళ్ల మధ్య ఉండాలి.
స్టైపెండ్: నెలకు రూ.56100.
ఎంపిక: విద్యార్హతలు, ఇతర వివరాల ఆధారంగా అభ్యర్థులను మొదట షార్ట్‌లిస్టింగ్ చేస్తారు. షార్ట్‌లిస్ట్ చేసిన వారికి ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఎంపికైనవారికి చివరగా మెడికల్ టెస్ట్ ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: 15.02.2023.
వెబ్‌సైట్: https://www.joinindianarmy.nic.in/Authentication.aspx

ఎన్ఐఆర్‌డీపీ-హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీ) 17 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: సీనియర్ కన్సల్టెంట్, కన్సల్టెంట్, ప్రాజెక్ట్ ట్రెయినింగ్ మేనేజర్, ప్రాజెక్ట్ అసిస్టెంట్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి బ్యాచిలర్స్ డిగ్రీ/ డిప్లొమా/మాస్టర్స్ డిగ్రీ.
వయసు: 40-62 ఏళ్ల ఉండాలి.
ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు ఫీజు:** రూ.300.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30.01.2023
వెబ్‌సైట్: http://nirdpr.org.in/

135 మైనింగ్ సర్దార్, సర్వేయర్ పోస్టులు

నాగ్‌పుర్‌లోని వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్.. మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లోని డబ్ల్యూసీఎల్‌కు చెందిన భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల్లో 135 మైనింగ్ సర్దార్, సర్వేయర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. మైనింగ్ సర్దార్ (టెక్నికల్ అండ్ సూపర్‌వైజరీ గ్రేడ్-సి): 107
2. సర్వేయర్- మైనింగ్(టెక్నికల్ అండ్ సూపర్‌వైజరీ గ్రేడ్-బి): 28

అర్హత: సంబంధిత విభాగంలో మెట్రిక్యులేషన్, డిప్లొమా.
వయసు: (19-01-2023 నాటికి): 18 - 30 సంవత్సరాల మధ్య ఉండాలి.
దరఖాస్తు రుసుము: రూ.1180 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈఎస్ఎం అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10-02-2023.
వెబ్‌సైట్: http://www.westerncoal.in/index1.php

తెలంగాణలో గ్రూప్-I ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడి జూన్‌లో మెయిన్స్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జనవరి నెలాఖరుకు గ్రూప్-I ప్రిలిమ్స్ ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ఈ తరుణంలో కీలకమైన గ్రూప్-I మెయిన్స్‌లో విజయం సాధించేందుకు అభ్యర్థులు ఏ ముఖ్య అంశాలపై దృష్టి పెట్టాలో పరిశీలిద్దాం!

ఈ ఏడింటిపై పట్టుంటే.. మార్కుల పంటే!

గ్రూప్- I మెయిన్స్ ప్రిపరేషన్ మెలకువలు

I. కంటెంట్ నిర్వహణ

ఏ పోటీ పరీక్షకైనా కంటెంట్‌లో అభ్యర్థులకు బలమైన పట్టు లేకపోతే విజయం సాధించలేరు. అదే సూత్రం ఇక్కడ కూడా వర్తిస్తుంది. కానీ మిగతా ఆబ్జెక్టివ్ పోటీ పరీక్షల్లో సిలబస్ మొత్తాన్ని చదవాలి. కానీ గ్రూప్-1 లాంటి డిస్క్రిప్టివ్ ఆధారిత మెయిన్ పరీక్షల్లో కంటెంట్ మొత్తం చదవటం సరైన నిర్ణయం కాదు. ప్రతి పేపర్‌లో ఎన్ని ప్రశ్నలు వస్తాయి, ఏ టాపిక్స్‌పై ప్రశ్నలు అడగడానికి అవకాశం ఎక్కువుంది అనే ప్రాథమిక అంచనాకు ముందు రావాలి. అలా వచ్చినప్పుడు కొన్ని సందర్భాల్లో కొన్ని చాప్టర్లను పూర్తిగా వదిలివేయవచ్చు. లేదా ఒక చాప్టర్లో కొన్ని టాపిక్స్‌ను వదిలివేయవచ్చు. అప్పుడు ఎంపిక చేసుకున్నవాటిపై సమగ్రమైన లోతైన దృష్టి నిలపాల్సి ఉంటుంది. అలా టాపిక్‌లవారీగా చదివేటప్పుడే ఆయా టాపిక్కులపై గతంలో వచ్చిన ప్రశ్నలను పరిశీలించుకోవాలి. గత అనుభవాలను బట్టి ప్రస్తుతం ఎటువంటి ప్రశ్నలు రావటానికి అవకాశం ఉంటుందో ఊహించుకోవాలి. అలా అంచనా వేసేటప్పుడు అధ్యాపకుల, పోటీ పరీక్షల నిపుణుల, సీనియర్ అభ్యర్థుల అభిప్రాయాల్ని తీసుకోవడం ద్వారా సన్నద్ధతను హేతుబద్ధంగా మలుచుకోవచ్చు.

✦ సబ్జెక్టుల స్వభావాన్ని బట్టి కొన్ని సబ్జెక్టులు అభ్యర్థులకు ధారాళంగా మార్కులను ఇస్తాయి. కొన్ని సబ్జెక్టుల్లో ఎంత చదివినా, ఎంత బాగా రాసినా నిర్దిష్ట పరిమితి దాటి మార్కులు వచ్చే అవకాశం తక్కువ. ఉదాహరణకు చరిత్ర, భౌగోళిక, ఆర్థిక సంబంధిత విభాగాల్లో ఎంత గట్టి ప్రయత్నం చేసినా పూర్తిస్థాయిలో మార్కులు పొందడం కష్టతరం. శాస్త్ర సాంకేతికత, రాజ్యాంగం, సాధారణ వ్యాసం, డేటా ఇంటర్‌ప్రెటేషన్ మొదలైనవాటిలో మాత్రం బాగా కష్టపడితే గరిష్ఠ మార్కులకు అవకాశం స్పష్టం. అందువల్ల అన్ని పేపర్లనూ సమానంగా అధ్యయనం చేయాలనే సూత్రం పాటిస్తూనే స్కోరింగ్ అవకాశమున్న పేపర్లపై దృష్టిపెడితే అదనపు మార్కులు సాధించవచ్చు.

✦ ఒక పేపర్ స్కోరింగ్ అయినా కాకపోయినా, ఆ పేపర్‌లోని వివిధ చాప్టర్లు సమాన మార్కులు ఇచ్చే అవకాశమున్నా కొన్ని చాప్టర్లపై కృషి చేయటం ద్వారా అదనపు మార్కులు పొందొచ్చు. కొన్ని చాప్టర్లలో ఎంత కష్టపడినా మార్కులు పొందే అవకాశం తక్కువ ఉంటుంది. ఈ సూక్ష్మ వివేచన కూడా మార్కులను పెంచేందుకు ఉపయోగపడుతుంది.

✦ అభ్యర్థులు పేపర్ల వారీగా స్కోరింగ్ పేపర్లు, నాన్ స్కోరింగ్ పేపర్లు అనేవాటిని అర్థం చేసుకుని చాప్టర్ల వారీగా కూడా అదే రకమైన అంచనా ద్వారా మెరుగైన ఫలితం రాబట్టుకోవచ్చు. ర్యాంకును మెరుగుపరుచుకోవచ్చు. ఒక రకంగా పండ్లు ఉండే చెట్టుకే రాళ్లు వేసి లబ్ధి పొందటం.

✦ ఇలాంటి మెలకువలు పాటించడం ద్వారా సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. పైగా శ్రమను హేతుబద్ధంగా వినియోగించడానికి అవకాశం ఎక్కువ.

2. ప్రశ్నల రూపం - తీరుతెన్నులు

గ్రూప్-1 మెయిన్స్ లాంటి డిస్క్రిప్టివ్ పరీక్షల్లో విజయవంతం అవ్వాలనుకుంటే కంటెంట్‌ని చదవడమే కాకుండా గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సర్వీస్ కమిషన్లు ఆయా టాపిక్కులపై ఎలాంటి ప్రశ్నలు ఇస్తున్నాయో అధ్యయనం చేయాలి. దీని ద్వారా రాబోయే ప్రశ్నల రూపాన్నీ, తీరుతెన్నులనూ అర్థం చేసుకోగలిగి కంటెంట్‌ను ఏ విధంగా చదవాలో స్పష్టత ఏర్పడుతుంది.

ఉదాహరణకు ఇటీవల రెండు రాష్ట్రాలు నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల్లో గతానికి భిన్నంగా యూపీఎస్సీ తరహాలో జతపరిచే ప్రశ్నలు, ఎక్కువ సమయాన్ని కోరే ప్రశ్నలు, ఎసర్షన్- రీజన్ ప్రశ్నలను అడిగారు. ఇది యాదృచ్ఛిక పరిణామం కాదు. వ్యూహాత్మకంగా సర్వీస్ కమిషన్లు యూపీఎస్సీ అడుగుజాడల్లో పయనిస్తున్నాయని చెప్పవచ్చు. రెండు రాష్ట్రాల్లో రాబోయే మెయిన్స్ పరీక్షల్లో కూడా అదే ప్రశ్నల ధోరణి కొనసాగే అవకాశం కొంతవరకైనా ఉంది. ముఖ్యంగా సీనియర్ అభ్యర్థులు గత ప్రిపరేషన్ విధానంలో ప్రస్తుత అంచనాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలి. కొత్త అభ్యర్థులు కూడా ప్రశ్నల ధోరణిలోని నాడిని పసిగట్టి ప్రిపేరయితే మంచి మార్కులు రాబట్టటం పెద్ద కష్టమేమీ కాదు.

'వివరించండి, విశ్లేషించండి, నిరూపించండి, అంగీకరించండి, వ్యతిరేకించండి, చర్చించండి, వ్యాఖ్యానించండి' మొదలైన రకరకాల ట్యాగ్‌లను బట్టి సమాధానాలు ఎలా రాయాలో అభ్యర్థులు స్పష్టత ఏర్పరుచుకోవాలి. కొన్ని సందర్భాల్లో ఎలాంటి ట్యాగ్ లేకుండా కూడా ప్రశ్నలు వస్తాయి. వాటిని ఎలా ఎదుర్కోవాలో గ్రహించాలి. ప్రశ్నలనేవి ఆయుధాల్లాంటివి. వాటిని సరిగా సాన పెట్టుకుంటే పోటీ పరీక్షల యుద్ధంలో విజయం తథ్యం!

3. అనువర్తనం ముఖ్యం

రాష్ట్రస్థాయి పరిపాలన అధికారులను ఎంపిక చేసే లక్ష్యంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఇది గుర్తిస్తే అందుకు తగిన పరిపాలన సంబంధిత లక్షణాలు అభ్యర్థుల్లో ఉన్నాయా లేవా అని పరిశీలించేందుకు ఈ పరీక్షలు ఆధారం అని గమనించవచ్చు. ఆ క్రమంలో... వివిధ రకాల సామాజిక, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, పరిపాలన మొదలైన సిలబస్ అంశాల్లో అభ్యర్థుల అవగాహనను అనువర్తన కోణంలో పరిశీలిస్తారు. అంటే సమాధానాల్లో ప్రత్యేకంగా అడిగితే తప్ప సైద్ధాంతిక అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టడం సరైన నిర్ణయం కాదు.

ఉదాహరణకు రాజ్యాంగంలో ఆర్టికల్స్ రాయటం వేరు. ఆయా ఆర్టికల్స్‌కు సంబంధించిన వివాదాలు, తీర్పులు, ఫలితాలు మొదలైనవి రాయటం వేరు. జాగ్రఫీలో నేలల గురించి చదవటం వేరు. ఆయా నేలల వల్ల ఆయా ప్రాంతాల్లో ఏర్పడిన సామాజిక, ఆర్థిక, పరిపాలన అవసరాలను ప్రస్తావిస్తూ సమాధానం రాయడం వేరు.

తెలంగాణ గ్రూప్-1లో సొసైటీ అనే విభాగంలో సామాజిక శాస్త్ర సైద్ధాంతిక అంశాలను చదవాల్సిన అవసరమే లేదు. ఆయా సామాజిక నిర్మితులు పరిపాలనలో, సమాజంలో ఏ విధమైన ఫలితాలను ఇస్తున్నాయో అధ్యయనం చేయటం ముఖ్యమైన విషయం. ఇదే సూక్ష్మం శాస్త్ర సాంకేతిక విభాగంలో కూడా వర్తిస్తుంది. వ్యాసరచనలో అయితే అనువర్తన విశ్వరూపం చూపించాలి.

4. వర్తమాన అంశాలకు ప్రాధాన్యం

ఈ పరీక్షల్లో విజయానికి సులభమైన మార్గం ఏమిటంటే- వర్తమానాన్ని లోతుగా, విస్తృతంగా అర్థం చేసుకోవడం. చరిత్ర, భౌగోళిక అంశాలు మొదలైన ఒకటి రెండు అంశాలు తప్ప మిగతా విభాగాలన్నీ అత్యధిక వర్తమానతను కోరేవే. రాజ్యాంగం, గవర్నెన్స్, శాస్త్ర సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, జనరల్ ఎస్సే మొదలైన విభాగాల ప్రశ్నలకు వీలైనంత వర్తమాన తను జోడించి సమాధానాలను గుబాళింపజేస్తే విజయానికి అవసరమైన మార్కులు తథ్యం. అందుకనే కరెంట్ అఫైర్స్ బాగా ప్రిపేర్ అవ్వండని విజేతలైన అభ్యర్థులు ఎప్పుడూ చెబుతూవుంటారు. కరెంట్ అఫైర్స్‌ను జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ పరంగా చదివేటప్పుడు పరిపాలన, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, రాజ్యాంగ మొదలైన బహుముఖ కోణాల్లో ఆయా విషయాలను విశ్లేషించుకుని సమాధానాలతో అనుసంధానించుకోవాలి. ఈ నైపుణ్యం సాధిస్తే సగం విజయం సాధించినట్లే.

5. ప్రాంతీయత కూడా ప్రధానమే

గ్రూప్-1 ప్రిలిమినరీ అనుభవాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి. తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమినరీలో 150 ప్రశ్నలకు దాదాపు 40 ప్రశ్నలు తెలంగాణ సంబంధిత అంశాల మీదే అడిగారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ పథకాలపై ప్రశ్నలు వచ్చాయి. రెండు రాష్ట్రాల గ్రూప్-1 మెయిన్ సిలబస్‌లో ప్రాంతీయ అంశాలకు పెద్దపీట వేశారు. ముఖ్యంగా యూపీఎస్సీ అభ్యర్థులు గ్రూప్-1 కి రాసేటప్పుడు.. ఈ విధమైన స్థానికీకరణం చాలా ముఖ్యమని గమనించాలి. 250 నుంచి 300 మార్కులకు ప్రాంతీయ విషయాలపై అడిగే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. తెలంగాణ మెయిన్స్ సిలబస్‌లో అంతర్జాతీయ అంశాలను తీసివేసి తెలంగాణ ఉద్యమాన్ని 6వ పేపర్‌గా 150 మార్కులకు ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా ప్రాంతీయ విషయాలకు 50 మార్కుల వ్యాసాన్ని ఇచ్చారు. అందువల్ల అభ్యర్థులు ఆర్థిక, భౌగోళిక, చారిత్రక, పరిపాలన విషయాలను తప్పనిసరిగా ప్రాంతీయ కోణంలో చదివి రాసినప్పుడే విజయం సాధించగలుగుతారు.

6. రాయటం సాధన.. సాధన

అభ్యర్థుల స్కోరును గణనీయంగా పెంచడంలో రాతసాధన కీలకమైన ఆయుధం. సమయం సరిపోతుందనుకుంటే సొంత నోట్సు రాయటం ద్వారా రాత సాధన చేయవచ్చు. ఒకవేళ తగినంత సమయం లేదని భావిస్తే చదివిన ప్రతి అంశానికీ సారాంశం తయారుచేసుకోవడం ద్వారా పెన్ను కదులుతూ ఉండాలి. అదేవిధంగా రాత సాధనలో అంతర్భాగంగానూ, సమయ నిర్వహణలో లోపాలను గుర్తించేందుకూ తప్పనిసరిగా చాప్టర్ వారీగా టెస్టులతో పాటు గ్రాండ్ టెస్ట్‌కు హాజరవడం మంచిది. దీనిద్వారా గణనీయమైన మెరుగుదల మార్కుల్లో కనిపిస్తుంది, భావవ్యక్తీకరణ బలపడుతుంది. కంటెంట్ సాధనలోని బలాలూ, బలహీనతలూ అర్థమవుతాయి. తప్పులను పరిష్కరించుకునే అవకాశం ఏర్పడుతుంది. ఇలా రాత సాధన లేని అభ్యర్థుల్లో పరీక్ష హాల్లో చాలా సందర్భాల్లో అనుకున్నది రాయలేక, సమయానికి రాయలేక ఒత్తిడికి గురవుతారు, అపజయానికి దగ్గరవుతారు.

7. నవ్యత, సృజనాత్మకత

పుస్తకాల్లోని సమాచారాన్నీ, కోచింగ్ సెంటర్ల నోట్సునూ యథాతథంగా సమాధానాలుగా రాసే అభ్యర్థులు ఎక్కువ సందర్భాల్లో విఫలమయ్యే అవకాశాలున్నాయి. గత విజేతలు అందరూ తాము నేర్చుకున్న వివిధ విషయాలకు సొంత ఆలోచనలతో నవ్యత, సృజనాత్మకతలను మేళవించి సమాధానాలు రాశారు. అలా గరిష్ఠ మార్కులు పొంది ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. ఈ వాస్తవం గ్రహించి కొత్తదనంతో సృజనాత్మకతను జోడించి సమాధానాలు రాయటానికి కృషి చేయాలి. అంతిమంగా ఆ జవాబులు సొంత ముద్రతో ఉన్నాయనే భావన దిద్దేవారికి కలిగిస్తే.. మంచి మార్కులు తప్పనిసరిగా వస్తాయి.



– కొడాలి భవానీ శంకర్

గ్రూప్-I మెయిన్స్‌లో మార్పులు

తెలంగాణ గ్రూప్ 1 పరీక్షలో ఇంటర్వ్యూ ఎత్తివేయడంతో అభ్యర్థుల సామర్థ్యాలను మరింత లోతుగా పరిశీలించాలనే కోణంలో ... కొన్ని మార్పులను ఇటీవల సర్వీస్ కమిషన్ ప్రకటించింది. వీటిని గుర్తించి అందుకనుగుణంగా సన్నద్ధతను మార్చుకోవాలి..

✦ వ్యాసరచన 1000 పదాల లోపు రాయాలని పేర్కొన్నారు. ఒకరకంగా అభ్యర్థులకిది సవాల్. తెలుగు మీడియం అభ్యర్థులకు క్లిష్టమైన విషయమే. అందువల్ల అభ్యర్థులు రైటింగ్ సాధన వేగవంతం చేసి వీలైనంత ఎక్కువ సమాచారాన్ని వ్యాసంలో పొందుపరిచేందుకు సిద్ధపడాలి.

✦ మిగతా 5 పేపర్లలో ప్రతి సెక్షన్‌లోనూ రెండు ప్రశ్నలకు ఛాయిస్ ఉండదని ప్రకటించారు. మిగతా మూడు ప్రశ్నలకు ఛాయిస్ ఉంటుంది. ఛాయిస్ లేని ప్రశ్నలు ప్రతి సెక్షన్‌లోని మొదటి రెండు చాప్టర్ల నుంచి ఇస్తారా, ఏ చాప్టర్ నుంచైనా ఇవ్వవచ్చా అనే స్పష్టత లోపించింది. ఒకవేళ సర్వీస్ కమిషన్ అలాంటి స్పష్టత ఇవ్వనట్లయితే అన్ని చాప్టర్లనూ పూర్తిస్థాయిలో చదవాలి. దీనికి అధిక సమయాన్ని వెచ్చించాలి.

✦ పేపర్ 5 లోని మూడో విభాగమైన డేటా ఇంటర్‌ప్రెటేషన్లో 5 చాప్టర్లు ఉన్నాయి. అయితే తాజా సూచనల ప్రకారం 30 ప్రశ్నల్లో 25 రాయాలని ప్రకటించారు. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున 50 మార్కులు గరిష్ఠంగా ఉంటాయి. ప్రతి చాప్టర్లో ఆరు ప్రశ్నలు ఇచ్చి ఐదు రాయమంటారా? అన్ని చాప్టర్లలో కలిపి 30 ప్రశ్నలు ఇచ్చి 25 ఎంపిక చేసుకోమంటారా అనే విషయంలోనూ స్పష్టత లేదు. 30 ప్రశ్నలు ఇచ్చేట్లయితే .. అభ్యర్థులు ఎటువంటి ఛాయిస్ జోలికి పోకుండా మొత్తంగా చదవాలి. ఇది కూడా ఇబ్బందే. అయితే అభ్యర్థులు ఏ పరిస్థితికైనా సిద్ధపడాలి. సన్నద్ధతను అందుకనుగుణంగా మార్చుకోవాలి.

✦ గతంలో క్వాలిఫైయింగ్‌గా ఇంగ్లిష్, తెలుగు భాషలు రెండు పేపర్లుగా ఉండేవి. ప్రస్తుతం ఇంగ్లిష్‌ను మాత్రమే క్వాలిఫైయింగ్ పేపర్‌గా నిర్ణయించారు.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

మార్కెటింగ్
సంస్థ: కోడింగ్ జూనియర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 02.02.2023
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2b0589

కమ్యూనికేషన్స్
సంస్థ: అడెన్‌గో
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: 02.02.2023
అర్హతలు: కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/d22073

మోషన్ గ్రాఫిక్స్
సంస్థ: క్రియేటివైజ్
స్టైపెండ్: నెలకు రూ.8,000-15,000
దరఖాస్తు గడువు: 02.02.2023
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ప్రీమియర్ ప్రో, యానిమేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/fe3318

న్యూస్ రిపోర్టింగ్
సంస్థ: బ్లాక్‌కాఫర్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: 02.02.2023
అర్హతలు: యాంకరింగ్, ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/1a1f1d

గెయిల్‌లో 277 కొలువులు

ప్రభుత్వ రంగంలోని మహారత్న, సహజ వాయు సంస్థ అయిన గెయిల్ (ఇండియా) లిమిటెడ్ 277 పోస్టులను భర్తీ చేయబోతోంది. సీనియర్ ఆఫీసర్/ ఆఫీసర్ (సెక్యూరిటీ) పోస్టులకు అభ్యర్థులను పీఈటీ, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు. పీడబ్ల్యూడీ అభ్యర్థులకు వీటి నుంచి మినహాయింపు ఉంటుంది.

ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, సెక్యూరిటీ, ఫైర్ అండ్ సేఫ్టీ, మెకానికల్, రెన్యూవబుల్ ఎనర్జీ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి.

అర్హత: పోస్టును బట్టి సంబంధిత స్పెషలైజేషన్‌లో 65 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్/ బీఈ/ బీటెక్/ ఎంబీఏ/ సీఏ/ సీఎంఏ/ మాస్టర్స్ డిగ్రీ/ పీజీ డిప్లొమా పాసవ్వాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు 60 శాతం సాధించాలి.

1. చీఫ్ మేనేజర్ (రెన్యూవబుల్ ఎనర్జీ): ఎలక్ట్రికల్/ మెకానికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ ఎలక్ట్రికల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ కెమికల్ డిగ్రీ, కేంద్ర/రాష్ట్ర/ ప్రైవేటు సంస్థల్లో 12 ఏళ్ల అనుభవం ఉండాలి. విండ్/ సోలార్/ హైడ్రోజన్ విభాగాల్లో పనిచేయాలి.
2. సీనియర్ ఇంజినీర్: ఎలక్ట్రికల్/మెకానికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ఎలక్ట్రికల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/కెమికల్ ఇంజినీరింగ్, ఏడాది ఉద్యోగానుభవం ఉండాలి.
3. సీనియర్ ఇంజినీర్ (కెమికల్): కెమికల్/ పెట్రోకెమికల్/కెమికల్ టెక్నాలజీ/పెట్రో కెమికల్ టెక్నాలజీ/కెమికల్ టెక్నాలజీ అండ్ పాలిమర్ సైన్స్/ కెమికల్ టెక్నాలజీ అండ్ పబ్లిక్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ డిగ్రీ, పెట్రోకెమికల్ ప్లాంట్/ హైడ్రోకార్బన్ రిఫైనరీ/ ఫెర్టిలైజర్ ప్లాంట్ నిర్వహణలో ఏడాది అనుభవం ఉండాలి.
4. సీనియర్ ఇంజినీర్ (మెకానికల్): మెకానికల్/ప్రొడక్షన్/ప్రొడక్షన్ అండ్ ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/కెమికల్ అండ్ ఆటోమొబైల్ ఇంజినీరింగ్, పెట్రోకెమికల్ ప్లాంట్/ హైడ్రోకార్బన్ రిఫైనరీ/ పెర్టిలైజర్ ప్లాంట్ నిర్వహణలో ఏడాది అనుభవం ఉండాలి.
5. సీనియర్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్): ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిగ్రీ, ఆయిల్, గ్యాస్ పైప్‌లైన్ల నిర్మాణం, నిర్వహణలో ఏడాది అనుభవం ఉండాలి.
6. సీనియర్ ఇంజినీర్ (ఇన్‌స్ట్రుమెంటేషన్): ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రికల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిగ్రీ.
7. సీనియర్ ఇంజినీర్ (గెయిల్‌టెల్ టీసీ/ టీఎం): ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్ అండ్ టెలికమ్యూనికేషన్‌లో ఇంజినీరింగ్ డిగ్రీ, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు/అండర్‌టేకింగ్స్/ భారీ ప్రైవేటు సంస్థలకు చెందిన ఫైర్ అండ్ సేఫ్టీ విభాగంలో ఎగ్జిక్యూటివ్‌గా ఏడాది అనుభవం ఉండాలి.
8. సీనియర్ ఇంజినీర్ (మెటలర్జీ): మెటలర్జీ/మెటలర్జీ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ డిగ్రీ, మెటలర్జీ/మెటలర్జీ అండ్ మినరల్స్ టెస్టింగ్/డ్యామేజ్ మెకానిజాన్ని గుర్తించడంలో ఏడాది అనుభవం ఉండాలి.
9. సీనియర్ ఆఫీసర్ (ఫైర్ అండ్ సేఫ్టీ): ఫైర్/ఫైర్ అండ్ సేఫ్టీలో ఇంజినీరింగ్ డిగ్రీ, ఫైర్ అండ్ సేఫ్టీ విభాగంలో ఏడాది పనిచేసిన అనుభవం ఉండాలి.
10. సీనియర్ ఆఫీసర్ (సీఅండ్‌డీ): కెమికల్/మెకానికల్/ ఎలక్ట్రికల్/ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఐటీ/ కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/మెటలర్జీ/ సివిల్/టెలి కమ్యూనికేషన్‌లో ఇంజినీరింగ్ డిగ్రీ, కాంట్రాక్ట్ అండ్ ప్రొక్యూర్‌మెంట్/మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/స్టోర్స్ అండ్ పర్చేస్ విభాగంలో ఏడాది అనుభవం.
11. సీనియర్ ఆఫీసర్ (మార్కెటింగ్): ఇంజినీరింగ్ డిగ్రీ, మార్కెటింగ్/ఆయిల్ అండ్ గ్యాస్/ పెట్రోలియం అండ్ ఎనర్జీ/ ఎనర్జీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్/ ఇంటర్నేషనల్ బిజినెస్‌లో ఎంబీఏ డిగ్రీ. సంబంధిత విభాగంలో ఏడాది ఉద్యోగానుభవం ఉండాలి.
12. సీనియర్ ఆఫీసర్ (ఎఫ్‌అండ్‌ఏ): సీఏ/ సీఎంఏ (ఐసీడబ్ల్యూఏ) లేదా 60 శాతం మార్కులతో బీకాం పాసవ్వాలి. లేదా ఎంబీఏ ఫైనాన్స్ 65 శాతం మార్కులతో పాసవ్వాలి. ఏడాది అనుభవం.
13. సీనియర్ ఆఫీసర్ (హెచ్‌ఆర్): డిగ్రీ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ఎంఎస్‌డబ్ల్యూ.
14.